RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ - సంపుటి :11 - సంచిక : 334 - పేజీలు : 8- వెల : రూ : 3- బుధవారం 24 , ఏప్రిల్ 2024

## ఆమె అతడి చేతిలో కత్తి అయ్యి పాలమూరు

# కడుపులో పొడుస్తున్నది

## సీఎం రేవంత్ రెడ్డి

హైదరాడాద్ - వాస్తవ తెలంగాణ : బీజేపీ నాయకురాలు డీకే అరుణపైసీఎం రేవంత్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆమె ప్రధాని మోదీ చేతిలో కత్తి అయ్యి పాలమూరు కడుపులో పొడుస్తున్నదని ఆరోపిం చారు. పార్లమెంట్ ఎన్నికలప్రచారంలో భాగంగా మంగళవారం కొడంగల్ నియోజకవర్గంలో ఆయన మాట్లాడారు. డీకే అరుణ నీకు నాకు పోటీ ఏంటి? నీ దగ్గర ఉన్నదేంటి నేను ఆశించేది ఏంటని ప్రశ్నించారు.మోదీ పంచన చేరి పాలమూరు అన్యాయం చేస్తున్నావని పేర్కొన్నారు. కృష్ణా జలాలను మద్దూరు రాకుండా డీకే అరుణ అడ్డుకుందని విమర్శించారు. పీసీసీ పదవి, సీఎం పదవిని కొడంగల్ బిడ్డకు కాంగ్రెస్ ఇచ్చిం దన్నారు. రోజుకు 18 గంటలు కష్టపడుతూ అందరి సమస్యలు తీరుస్తున్నానని తెలిపారు.తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ప్రచారం కూడా చేయలేదు. అసెంబ్లీ ఎన్నికల్లో నామినేషన్ వేయడానికి ఒకసారి వచ్చి మళ్లీ రాలేదు. కానీ, పార్లమెంట్ ఎన్నికలకోసం ఇప్పటికే కొడంగల్‌కు 5 సార్లు వచ్చానని పేర్కొన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలన్నారు.



# బీసీల సత్తా చూపించాలి



17 ఎంపీ స్థానాలకు గానూ 12 స్థానాల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు. ఈ ఎన్నికల్లో ఎన్డీయేకు 220 సీట్లు, యూపీఏ 150 సీట్లు దాటే పరిస్థితి లేదు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీకి 12 సీట్లు కట్టబెడితే.. అటు ఎన్డీఏ, ఇటు యూపీఏ ఇద్దరూ కేసీఆర్ వద్దకు వచ్చి దండం పెడుతారు. తెలంగాణకు ఏం కావాలంటే అది చేస్తాం.. మాకు మద్దతివ్వండి అనే పరిస్థితి వస్తుంది. కాబట్టి ఈ ఎన్నికల్లో గులాబీ శ్రేణులు గట్టిగా పోరాడి మెజార్టీ స్థానాల్లో గెలిచే ప్రయత్నం చేయాలని కేటీఆర్ పేర్కొన్నారు. పార్టీ నుంచి పిరికిపందల్లా జారుకున్నారు..బీఆర్ఎస్ ప్రభుత్వంలో

రంగారెడ్డి - వాస్తవ తెలంగాణ : అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మోసం పార్ట్-1 నడిచింది.. పార్లమెంట్ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వంలో మోసం పార్ట్-2 సీక్వెల్ నడుస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. పంద్రాగస్టు లోగా రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి మోసానికి యత్నిస్తుందని ఆయన తెలిపారు. చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ నామినేషన్ కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ ప్రసంగించారు.తెలంగాణలో రంజిత్ రెడ్డి ఎంపీగా, పట్నం మహేందర్ రెడ్డి మంత్రిగా పదవులు అనుభవించిన వారు తల్లి లాంటి పార్టీకి మోసం చేశారు. ఈ ఎన్నికల్లో రంజిత్ రెడ్డి, పట్నం మహేందర్ రెడ్డి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉంది. అధికారం పోగానే పార్టీ నుంచి పిరికిపందల్లా జారుకున్నారు. 93 కులాలను ఐక్యం చేసిన బాహుబలి కాసాని జ్ఞానేశ్వర్. ఒక బలమైన నాయకుడు బలహీన వర్గాలకు గొంతుకై నిలబడ్డాడు. అలాంటి కాసానిని గెలిపించాలి. బలహీన వర్గాలకు రాజ్యాధికారం కావాలంటే కాసానిని గెలిపించి బీసీల సత్తా చూపించాలన్నారు కేటీఆర్.

# జగన్ చేసిన పనులు..

## చంద్రబాబు ఎందుకు చేయలేకపోయారు?.. ఏపీ సీఎం ఫైర్



అమరావతి - వాస్తవ తెలంగాణ : చంద్రబాబు హయాంలో స్కీములు లేవు.. స్కామ్‌లు మాత్రమే ఉన్నాయని ఏపీ సీఎం జగన్ ఎద్దేవా చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వైసీపీ చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర మంగళవారం నాడు విజయనగరం జిల్లా చెల్లూరుకు చేరుకుంది. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. చంద్రబాబు పాలన అంతా మోసం, దగా అని విమర్శించారు. ప్రజలకు మోసం చేయడమే చంద్రబాబు పని అని అన్నారు .ఇవాళ చంద్రబాబు వెనకాల దత్తపుత్రుడు, కాంగ్రెస్, బీజేపీ ఉన్నాయని అన్నారు. ఒక జగన్ మీదకు వీళ్లంతా ఏకమవుతున్నారని తెలిపారు. జగన్ ప్రజలకు మంచి చేయకపోయి ఉంటే.. వీళ్లంతా ఎందుకు ఏకమవుతున్నారని ప్రశ్నించారు. ఈ 58 నెలల పాలనలో ఇంటింటికీ చేసిన మంచి పనిపై నమ్మకం ఉందని తెలిపారు. ప్రతి వర్గానికి న్యాయం చేశామని అన్నారు. చంద్రబాబు మాత్రం అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. ప్రజల కలల్ని తన మోసాలతో వంచించడమే పనిగా పెట్టుకున్న బాబుకు, ఆ కూటమికి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉండాలని ప్రజలకు సూచించారు.ఎన్నికలప్పుడు తియ్యటి మాటలు చెప్పి.. ఆ తర్వాత మోసం చేసేవాళ్లను 420లు అని పిలవాలని అన్నారు. 420 మాత్రమే చంద్రముఖి బృందం అని కూడా అంటారన్నారు. పేదల కలల్ని అర్థం చేసుకుని.. దాదాపు 40 స్కీమ్స్ పెట్టామని గుర్తు చేశారు. చంద్రబాబు హయాంలో ఇలాంటి స్కీమ్స్ లేవని అన్నారు. చంద్రబాబు పాలనలో మహిళలను రోడ్డున పాడేసి.. వారి రక్తాన్ని పీల్చిన చంద్రముఖి పాలననే చూశామని తెలిపారు. చంద్రబాబు పాలనలో జరిగిన మోసాలను గుర్తుచేసుకోవాలని.. అదేవిధంగా మీ బిడ్డ పాలనలో ఎటువంటి మంచి జరిగిందో ఆలోచన చేయాలని సూచించారు. రాష్ట్రాన్ని దోచుకోవడమే చంద్రబాబు పని విమర్శించారు. జన్మభూమి కమిటీలతో చంద్రబాబు దోపిడీలకు పాల్పడ్డారని ఆరోపించారు. 2014లో మహిళల కోసం చంద్రబాబు అనేక హామీలు ఇచ్చారని.. వాటిలో ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు. స్కీమ్‌లతో ప్రజల జేబుల్లోకి డబ్బులు పంపింది ఎవరంటే జగన్ అని అంటారని.. అదే మీ జేబుల్లోని డబ్బును లాక్కున్నది ఎవరంటే చంద్రబాబు పేరు చెబుతారని అన్నారు. డ్రీమ్ ప్రజలదైతే.. స్కీమ్ మీ జగన్‌ది అని తెలిపారు. జగన్ చేసిన పనులు చంద్రబాబు ఎందుకు చేయలేకపోయారని ప్రశ్నించారు.

## హై లైట్స్

### నల్లగొండ గడ్డపై గులాబీ జెండా ఎగరేస్తాం : ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి



నల్లగొండ -వాస్తవ తెలంగాణ : నల్లగొండ గడ్డపై గులాబీ జెండా ఎగరేస్తాం. ప్రజల్లో ఉత్సాహం కనిపిస్తుంది. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందని సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. నల్లగొండ బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థిగా కంచర్ల కృష్ణా రెడ్డి నామినేషన్ వేసిన అనంతరం అనంతరం కలెక్టరేట్ వద్ద మీడియా సమావేశంలో మాట్లాడారు.పూటకో మాట మార్చే పార్టీ కాంగ్రెస్ అని ప్రజలకు అర్థం అయింది.రుణమాఫీ పై మాట మార్చారు. ఆ పార్టీ అన్నదాతలను నిలువునా మోసం చేసిందని మండిపడ్డారు. సీఎం రేవంత్ బూతులు తిడుతూ.. అబద్ధాలు ఆడుతూ..కాలం వెళ్లబుచ్చుతున్నారని విమర్శించారు. ఇక్కడున్నా ఓ జిల్లా మంత్రి రైతుబంధు అడిగితే చెప్పుతో కొడతానని అన్నాడు. వాళ్లనే చెప్పుతో కొట్టేందుకు రైతులు రెడీగా ఉన్నారని హెచ్చరించారు. సాగు, తాగుకు నీళ్లు ఇవ్వలేని దద్దమ్మలు ఈ మంత్రులు అని మండిపడ్డారు.కేసీఆర్‌కు మాత్రమే ఓటు అడిగే హక్కు ఉంది. పదవుల కోసం నోరు ముసుకున్న నాయకులు కాంగ్రెస్ వాళ్లు. కాంగ్రెస్ వాళ్లను తన్ని తరిమేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. సాగర్ నీళ్లను దోచుకు పోతుంటే మంత్రులు టైంపాస్ చేస్తున్నారని విమర్శించారు. సాగర్ డ్యామ్ మీదకు పోయే దమ్ము వీళ్లకు లేదు. రేపు సీఎం రేవంత్ రెడ్డి జిల్లాకు వచ్చి వీటి అన్నిటిపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గులాబీ జెండానే తెలంగాణకు శ్రీరామ రక్ష అని స్పష్టం చేశారు.

### పిఠాపురంలో పవన్ కల్యాణ్ నామినేషన్



అమరావతి - వాస్తవ తెలంగాణ : పిఠాపురం జనసేన అభ్యర్థిగా ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. పవన్ కల్యాణ్ వెంట నాగబాబు, టీడీపీ నేత వర్మ తదితరులు ఉన్నారు. నామినేషన్ దాఖలకు ముందు పవన్ కల్యాణ్ భారీ ర్యాలీ నిర్వహించారు. చేబ్రోలులోని పవన్ నివాసం నుంచి గొల్లప్రోలు మీదుగా పిఠాపురం వరకు ర్యాలీ నిర్వహించారు. పవన్ ర్యాలీలో కూటమి (టీడీపీ %-% బీజేపీ %-% జనసేన) నాయకులు, కార్యకర్తలు నేతలు భారీగా పాల్గొన్నారు. పిఠాపురం పాదగయ సెంటర్ వరకు పవన్ ర్యాలీ కొనసాగింది. అనంతరం పవన్ కల్యాణ్ నామినేషన్ సెట్లను ఆర్వోకు అందజేశారు. పిఠాపురం అసెంబ్లీకి నామినేషన్ దాఖలు అనంతరం పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. త్యాగాల్లో భాగంగా మండపేట, రామచంద్రపురం,పెద్దాపురంతో పాటు 30, 40 చోట్ల తమ అభ్యర్థుల్ని విత్ డ్రా చేసుకుని సర్దుకోమని చెప్పానన్నారు.

అందరు బాగుండాలి
అందులో మనం ఉండాలి



# వెలుగు గుట్టలో ఘనంగా హనుమత్ విజయోత్సవం





### -ప్రత్యేక పూజలు, మన్యు సూక్త హెూమం

ఉప్పల్, ఏప్రిల్ 23 ( వాస్తవ తెలంగాణ ): ఉప్పల్ క్రికెట్ గ్రౌండ్ పక్కన గల వెలుగు గుట్ట శ్రీ మల్లిఖార్జున స్వామి దేవాలయంలో క్షేత్రపాలకుడుగా కొలువై భక్తుల అభీష్టాలను నెరవేర్చే శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారికి మంగళవారం హనుమత్ విజయోత్సవం సందర్భంగా ఉదయం 6 గంటలకు స్వామివారికి విశేషముగా పంచామృతాభిషేకము, సోడసద్రవ్యాలతో అభిషేకము, సింధూరాభిషేకము, తమలపాకులతో అర్చన మహా మంగళ హారతి మరియు తీర్థప్రసాద వితరణ అత్యంత భక్తిశ్రద్ధలతో విశేషమైన భక్తుల నడుమ జరిగినది. అనంతరం ఉదయం 10 గంటలకు మన్యుసూక్త హెూమం ప్రారంభమై 11.30 గంటలకు పూర్ణాహుతితో స్వామివారి హెూమం పూర్తయింది. ఈ హెూమం నందు స్వామివారి ప్రత్యక్షంగా హెూమ జ్వాల యందు దర్శనమిచ్చి భక్తులకు ఆనందాన్ని కలిగించారు. ఈ విశేషమైన కార్యక్రమాలకు ఆలయ అర్చక సిబ్బందితోపాటు గొరిగే మల్లేష్ ( ఏ.జి.పి.) నాగమణి దంపతులు, రుక్మపాల్ రెడ్డి దంపతులు, శ్రీనివాస్ , రణధీర్ రెడ్డి కుటుంబ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి





ఉప్పల్, ఏప్రిల్ 23 ( వాస్తవ తెలంగాణ ): ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని పలు డివిజన్ల లో చర్లపల్లి ,మల్లాపూర్ ,హౌసింగ్ బోర్డ్ ,డివిషన్లలో హనుమాన్ జయంతి సందర్భంగా మంగళవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆంజనేయ స్వామి ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు పన్నాల దేవేందర్ రెడ్డి,ప్రభుదాస్ , మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు శ్రీనివాస్ రెడ్డి, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్‌రెడ్డికే ఓటు వేయండి: మందముల పరమేశ్వర్‌రెడ్డి







ఉప్పల్, ఏప్రిల్ 23( వాస్తవ తెలంగాణ ): మల్కాజిగిరి పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డికే ఓటు వేయాలని ఉప్పల్ నియోజకవర్గం ఆ పార్టీ ఇంఛార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి ,ధనపాల్ రెడ్డి పేర్కొన్నారు. సునీత మహేందర్‌రెడ్డి గెలుపుతోనే దేశానికి మలుపు సాధ్యమన్నారు. దేశానికి రాహుల్ గాంధీ ప్రధాని కావాలంటే మల్కాజిగిరి పార్లమెంట్ నుంచి సునీత మహేందర్‌రెడ్డిని గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. మల్లాపూర్ డివిజన్ అశోక్ నగర్ లో సునీత మహేందర్‌రెడ్డి గెలుపు కోసం మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ నాయకుల తో కలిసి పరమేశ్వర్ రెడ్డి ,మల్లాపూర్ ఇంచార్జి ధనపాల్ రెడ్డి పాదయాత్ర చేపట్టారు. ఇంటింటికి తిరుగుతూ సునీత మహేందర్‌రెడ్డి గారి హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. పదేళ్ల బీజేపీ పాలనలో దేశంలో అభివృద్ధి మాటే లేకుండా పోయిందన్నారు. సంక్షేమ పథకాలు కనుమరుగయ్యాయన్నారు. కార్పొరేట్ శక్తుల కోసమే బీజేపీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు.కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కాప్రా సాయి గౌడ్ ,నెమలి అనిల్ ,శ్రీకాంత్ రెడ్డి ,సుదర్శన్ ,జమీలా బేగం ,దంతూరి రాజు ,బాలరాజ్ గౌడ్ ,మల్లిక్ ,శ్రావణీ ,ముని ఫసియుద్దీన్ ,ఉపేందర్ రెడ్డి ,అశోక్ పాల్గొన్నారు.

# వీరాంజనేయ స్వామి దేవాలయం ప్రత్యేక పూజలు నిర్వహించిన మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ,రజిని దంపతులు





### - పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు

ఉప్పల్, ఏప్రిల్ 23( వాస్తవ తెలంగాణ ):మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం లోని శ్రీ తాడుబందు శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో భక్తి శ్రద్ధలతో మల్కాజిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దంపతులు, మల్కాజిగిరి పార్లమెంటరీ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి -రజిని దంపతులు, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సాయిజన్ శేఖర్ , బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ , రాము యాదవ్ , మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ గౌడ్ , మీర్పేట్ హౌసింగ్ బోర్డ్ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత్ కుటుంబాన్ని ఆదుకోవాలి వనం ఉపేందర్



రామన్నపేట-వాస్తవ తెలంగాణన్యూస్ :భువనగిరి పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల హాస్టల్ లో ఫుడ్ పాయిజనింగ్ తో చనిపోయిన ప్రశాంత్ మృతికి కారణం మొత్తం యంత్రాంగమని, ఆ అబ్బాయి చావు హృదయాలను కలిచి వేసిందని అధికారులు పోలీసులు మొత్తం మానవ హక్కులను ఉల్లంఘించారని ఎన్ పి ఆర్ డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ ఆరోపించారు. ఆ కుటుంబానికి ఎక్స్గ్రేషియా 25 లక్షలు ఇవ్వాలని ఆ కుటుంబానికి ఉద్యోగం కల్పించాలని ఆదివారం పోచంపల్లి మండలం పరిధిలోని జుబ్లక్ పల్లి గ్రామంలో ఈ మధ్యకాలంలో చనిపోయిన హాస్టల్ విద్యార్థి ప్రశాంత్ కుటుంబాన్ని వద్దకు వెళ్లి వారి తల్లిదండ్రులను ఓదార్చి జరిగిన ఘటన గురించి తెలుసుకోవడం సంఘం జరిగింది. సందర్భంగా వనం ఉపేందర్ మాట్లాడుతూ నాలుగైదు రోజులుగా ప్రశాంత్ కు హాస్టల్లో రక్తపు విరోచనాలు అయినప్పుడు ఎందుకు హాస్టల్ అధికారులు పట్టించుకోలేదని ప్రశ్నించారు. హాస్టల్ వార్డెన్ మరియు ప్రిన్సిపల్ ఎందుకు తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వకుండా తీవ్ర నిర్లక్ష్యం చేశారని అన్నారు. కుటుంబ సభ్యుడొకరు విషయం తెలుసుకొని బాబుని చూడడానికి వెళ్ళినప్పుడు నీళ్ల విరోచనాలతో తీవ్ర జ్వరంతో గజగజ వణుకుతున్న బాబును తానే స్వయంగా స్థానిక ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లాడని ఎందుకు హాస్టల్ సిబ్బంది తీసుకపోలేదని ప్రశ్నించారు. హైదరాబాదులో కూడా అనేక ఆసుపత్రులు తిరిగి బాబును కాపాడుకోవడానికి ఆ కుటుంబ సభ్యులు తీవ్ర కృషి చేసిన అధికారులు అప్పుడు కూడా ఎందుకు సహకరించలేదని అన్నారు. చనిపోయిన తర్వాత పోలీసుల తీరు కూడా చనిపోయిన బాబు తల్లిదండ్రులతో వివరించిన తీరు బాగాలేదని కుటుంబ సభ్యులను అంబులెన్స్ నుండి చనిపోయిన బాబును ఎక్కడ తీసుకుపోయినారో తెలియజేయకపోవడం అనేక అనుమానాలకు తావునీస్తుందని ఆవేదన వెలిబుచ్చారు. బాబు చనిపోయినప్పుడు బాబు తల్లిదండ్రుల దగ్గర వైద్యం ఖర్చు నిమిత్తం 76 వేల రూపాయలు ఉంటే వాటిని కూడా పోలీసులు దౌర్జన్యం వల్ల పోగొట్టుకున్నారని అన్నారు. మొత్తం ఈ ఘటన పైన సమగ్ర విచారణ జరపాలని దీనికి జిల్లా కలెక్టర్ పూర్తిగా బాధ్యత వహించాలని సాంఘిక సంక్షేమ హాస్టల్లో ఉన్న అధికారులందరినీ సస్పెండ్ చేయాలని, అబ్బాయి తల్లిదండ్రుల పై దురుసుగా ప్రవర్తించి నాన్న ఇబ్బందులు పెట్టిన పోలీసు ఎస్ఐ పై ఇతర అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు చేశారు.

# ఈద్ మిలాప్ కు హాజరైన కాంగ్రెస్ నేతలు





### -ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి, హన్మంతరావు పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్, ఏప్రిల్ 23 ( వాస్తవ తెలంగాణ ):ఉప్పల్ నియోజకవర్గం, హెచ్ బి కాలనీ కాలనీలోని మసీదు- ఇ- అలంగీర్ లో జరిగిన ఈద్ మిలాప్ కార్యక్రమానికి కాంగ్రెస్ నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మసీదులో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి గారు ,మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు గారు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ఉప్పల్ నియోజకవర్గ మైనారిటీ నాయకులు పాల్గొన్నారు

# మోడీని మరోసారి పీఎం చేద్దాం: ఈటెల జమున





రామంతపూర్, ఏప్రిల్ 23( వాస్తవ తెలంగాణ ): మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గానికి బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఈటెల రాజేందర్ కు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ మంగళవారం కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు ఆధ్వర్యంలో రామంతపూర్ డివిజన్ పరిధిలోని నెహ్రూ నగర్ ఇందిరానగర్ తదితర ప్రాంతాల్లో నిర్వహించిన ప్రచారానికి ఈటెల రాజేందర్ సతీమణి జమున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దూరదృష్టి గల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత్ ముందడుగు వేసి మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. మోడీని ప్రధానమంత్రి చేయడానికి ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. కార్పొరేటర్ శ్రీవాణి, రాష్ట్ర బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి మాట్లాడుతూ సబ్కా సాత్ సబ్ కా వికాస్ అనే నినాదాన్ని అక్షరాల ఆచరణలో చూపెడుతున్న ప్రధాని మోడీ భారతీయుల జీవితాల్లో పెద్ద ఎత్తున మార్పు తీసుకువచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి,జిల్లా బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు బండి పద్మ, ముత్తినేని జగదీష్, గడ్డం సాయికిరణ్, బాలకృష్ణ గౌడ్, కుమారస్వామి, రేవు నరసింహ, మాణిక్యం, సంతోష్, వెంపటి శ్రీనివాస్, మహేశ్వర్ రెడ్డి, వేముల తిరుపతయ్య, బి.లింగం, దయానంద రెడ్డి, బొడ్డుపల్లి ఆనంద్ , తమ్మల రవి, జటా ధీరజ్ ,తాళ్ళమంగా, అంబటి భాగ్యలక్ష్మి, అరుణ, వీణ, తదితరులు పాల్గొన్నారు.

# హబ్సిగూడ రామాలయంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు





### -ఆలయ కమిటీ చైర్మన్ గాయం శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

హబ్సిగూడ, ఏప్రిల్ 23( వాస్తవ తెలంగాణ ):హబ్సిగూడ స్ట్రీట్ నెంబర్ -1 లోని రామాలయంలో హనుమాన్ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ గాయం శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ముక్కులు తీర్చుకున్నారు. అనంతరం ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేతలు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, ఆలయ అర్చకులు శ్రీనివాస్ శర్మ పాల్గొన్నారు.

# పాస్టర్ల సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి



ఉప్పల్, ఏప్రిల్ 23( వాస్తవ తెలంగాణ ): ఉప్పల్ నియోజకవర్గంలో బాప్టిస్ట్ చర్చి మల్లాపూర్ లో పాస్టర్ల సమావేశం లో పాల్గొన్న ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి ,ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ,తెలంగాణ స్టేట్ క్రిస్టియన్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ ,ధన్ పాల రెడ్డి ,ఎజెక్కిల్ గారు,వివిరాజు , క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు

# కూరగాయల వ్యర్థాలతో ఎరువు తయారీ ప్రైవేటు భాగస్వామ్యంతో ప్రణాళిక సిద్ధం





### -ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు

ఉప్పల్, ఏప్రిల్ 23 ( వాస్తవ తెలంగాణ ): రాబోవు రోజుల్లో వీక్లీ మార్కెట్లు, ఉప్పల్ వెజిటేబుల్ మార్కెట్ వ్యర్థాల పై ట్రాన్స్ పోర్ట్ భారం తగ్గించనున్న ఉప్పల్ అధికారులు భారం తగ్గించనున్నారు. ఉప్పల్ సర్కిల్ లోని ఉప్పల్ డివిజన్ శాంతినగర్ వప్రా కంపోస్టింగ్ సొల్యూషన్స్ ప్రైవేట్ కంపోస్ట్ యార్డును ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు మంగళవారం సందర్శించారు. నిర్వాహకుల ద్వారా నిర్వహణ విధానాన్ని అడిగి తెలుసుకున్నారు . ఈ విధానంలో గ్రీన్ వేస్ట్ అనగా కూరగాయలు పండ్ల తొక్కలు, ఆకుకూరలు మొదలగు వాటిని వినియోగించి ఎరువు తయారు చేస్తున్న విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. సేంద్రియ ఎరువు తయారు చేయు విధానాన్ని ప్రజల వద్దకు తీసుకు వెళ్ళుటకు ముఖ్యంగా ఈ విధానాన్ని అపార్ట్మెంట్ , గేటెడ్ కమ్యూనిటీ వారి ద్వారా ఉత్సాహము చూపే రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారిద్వారా ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని అందుకు జి. హెచ్. ఎం. సి ఉప్పల్ సర్కిల్ సహకారం పూర్తిగా అందించనున్నట్లు డిప్యూటీ కమిషనర్ తెలియజేశారు . ఈ విధానానికి ఉప్పల్ సర్కిల్లో ఉన్న వెజిటబుల్ మార్కెట్ , దాదాపు 20 వీక్లీ మార్కెట్ల కూరగాయల వినియోగించనున్నట్లు, వ్యర్థాలను సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ విధానంలో భాగంగా తడి చెత్తను ఈ విధంగా ఉపయోగించి ఎరువు తయారు చేయడమే కాకుండా ట్రాన్స్ పోర్ట్ కు అయ్యేటువంటి ఖర్చులు కూడా నివారించవచ్చని డిప్యూటీ కమిషనర్ తెలియజేశారు. నిర్వాహకులు కుమారి పావని లొల్ల మున్సిపాలిటీ ద్వారా ప్రజల్లోకి సంయుక్త నిర్వహణకు తాము సుముఖంగా ఉన్నట్లు నిర్వాహకురాలు కుమారి పావని లొల్ల డిప్యూటీ కమిషనర్ గారికి తెలియజేశారు.

# పంట భూమిలో వాటా ఇవ్వాలంటూ దాడులు చేస్తున్నారు.



ప్రాణ భయంతో పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన : గుర్రల దత్తద్రి

తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మెదక్ జిల్లా మాసాయిపేట మండల కేంద్రంలోని ముగ్గురు అన్నదమ్ములు గుర్రాల దత్త్రాద్రి, గుర్రాల సత్తయ్య, గుర్రాల లక్ష్మణ్ వీరి తండ్రి గుర్రాల నరసయ్య ఈయన సంపాదించిన వ్యవసాయనికి సంబంధిత పొలము చెట్ల తిమ్మాయిపల్లి గ్రామ శివారులోని సర్వే నంబర్ 139 లో 10 ఎకరాల 2గుంటల వ్యవసాయ భూమిని నరసయ్య కుమారులైన ముగ్గురు అన్నదమ్ములు సమ భాగాలుగా పంచుకోవడం జరిగింది. మరియు ఎవరి ఇస్సలో వారు వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. అయితే ఇదిలా ఉండగా గత 13 రోజుల క్రితం దత్తాద్రి సహెూదరుడు సత్తయ్య తన కుమారులతో కలసి చేతికి వచ్చిన వరి పంటను ట్రాక్టర్ తో ధ్వంసం చేశారు ,ఇలా ఎందుకు చేస్తున్నావని దత్తాత్రి మరియు తన కుమారుడు కలిసి ఆయనను అడగగా ఈ పొలంలో నాకు ఇంకా వాటా వచ్చేది ఉన్నదని మీరు అడ్డు వస్తే మిమ్మల్ని ట్రాక్టర్ క్రింద వేస్తానని బెదిరిస్తూ చేతికి వచ్చిన వరి పొలాన్ని కొంతమేర ట్రాక్టర్ ద్వారా నాశనం చేశాడు. దత్తాత్రి కోడలు ఏడుస్తూ చేతికి వచ్చిన వరి పంటను నాశనం చేయడం ఎందుకు అవసరమైతే ఈ వరి పొలాన్ని మీరే కోసుకొ%శీ%డి అని ఎంత బతిమాలిన బామాలిన వినకుండా ట్రాక్టర్ తో పొలాన్ని నాశనం చేసే ప్రయత్నం చేశాడు. తిరిగి దత్తాత్రి పై తన కుమారునిపై దాడి చేయడంతో వారి ఇరువురికి స్వల్ప గాయాలయ్యాయి. ఇందుకుగాను దత్తాత్రి మరియు ఇతని కుమారుడు చేగుంట పోలీస్ స్టేషన్ లో జరిగిన సంఘటనపై ఫిర్యాదు చేశారు పోలీసులు పొలము వద్దకు వచ్చి విచారణ చేపట్టి కేసును దర్యాప్తు చేస్తున్నారు. మరియు దత్తాత్రీ తన కుమారుడు మేము కష్టపడి వేసుకున్న వరి పొలం చేతికి రావడంతో ఈ విధమైన అఘాయిత్యానికి పాల్పడుతూ మమ్ములను బెదిరిస్తూ భయభ్రాంతులకు, ఇబ్బందులకు గురి చేస్తున్న సత్తయ్యను వారి కుమారులపై ప్రభుత్వ రెవెన్యూ మరియు పోలీసు శాఖ అధికారులు చట్టపరమైన చర్యలు చేపట్టి మాకు తగిన న్యాయం చేయాలని మీడియా ద్వారా తెలిపారు.

# సదాశివపేట పట్టణంలో హనుమాన్ జయంతి వేడుకలు



సదాశివపేట వాస్తువ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి జిల్లా సదాశివపేట శ్రీ శ్రీ శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం పౌర్ణమి హనుమాన్ జయంతి పురస్కరించుకొని ఎంతో ప్రత్యేకత గల ఈ మందిరంలో పూజలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా స్థానిక ఇన్స్పెక్టర్ మహేష్ గౌడ్ పూజల్లో పాల్గొని శ్రీ శ్రీ శ్రీ వీరాంజనేయ స్వామి ఆశీస్సులు పొందారు అనంతరం దుర్గాప్రసాద్ భక్తులు స్వామి వారికి పంచామృత%శీ% అభిషేకములు మరియు డోలరోహణ మహా ప్రసాద వితరణ తదుపరి హనుమాన్ మందిర%శీ% నుండి పురవీధుల గుండా శ్రీరామ మందిరం వరకు శోభయాత్ర ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మరియు భక్తి బృందం అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు

# తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశండి.అంజయ్య,మండల విద్యాధికారి



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి జిల్లా. ఈరోజు సదాశివపేట మండలంలో 73 పాఠశాలలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించి ఈ విద్యా సంవత్సరం విద్యార్థుల ప్రగతిని తెలపడం జరిగింది. వేసవి సెలవుల్లో విద్యార్థులు తీసుకోవలసిన జాగ్రత్తలను మండల విద్యాధికారి డి.అంజయ్య తెలుపడం జరిగింది.అన్ని పాఠశాలలు ఆన్ లైన్ ప్రగతి పత్రాలు అందించడం జరిగింది. పాఠశాలకు ఈరోజు ఈ విద్యా సంవత్సరం చివరి రోజు. ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు వేసవి సెలవులు ఉంటాయి. పాఠశాలు తిరిగి 12 జూన్ 2024న ప్రారంభం అవుతాయి.73 ప్రభుత్వ పాఠశాలలో 8270 మంది విద్యార్థులకు ప్రగతి పత్రాలు అందజేయడం జరిగింది. 30 ప్రైవేట్ పాఠశాలలో 6,990 మంది విద్యార్థులకు ప్రగతి పత్రాలు అందించడం జరిగింది.ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సిఆర్పి రాజేశ్వర్ మరియు ఉపాధ్యాయులు మండల విద్యాధికారి, సదాశివపేట,పుల్కల్ మరియు చౌటాకూర్ మండలాలు. పాల్గొన్నారు

# సంగారెడ్డిలో: హిందు వాహిని ఆధ్వర్యంలో శోభయాత్ర.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం:హిందు వాహిని బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో సంగారెడ్డిలో శోభయాత్ర కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. పట్టణ శివారులోని శ్రీ వైకుంటపురం వద్ద దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీ కడద వరదచార్యులు శోభాయాత్రను ప్రారంభించారు. అనంతరం బైకులపై ర్యాలీగా వెళుతూ జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు. హిందూ హై ని శోభాయాత్రలో బజరంగ్దళ్ చెందిన హనుమాన్ ఆలయ కమిటీ వారు ఆధ్వర్యంలో శోభయాత్ర జరిగినది. బైకులపై వెళుతూ జైశ్రీరామ్ అంటూ పట్టణంలోని అన్ని హనుమాన్ దేవాలయాల మీదుగా శోభయాత్ర కార్యక్రమాన్ని హిందు వాహిని ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగినది.



# పోతిరెడ్డిపల్లి లో ఘనంగా హనుమాన్ జన్మ ఉత్సవం.



సంగారెడ్డి వాస్తు తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :శ్రీ హనుమాన్ బ్రహ్మోత్సవం సందర్భంగా సంగారెడ్డి పట్టణం పోతిరెడ్డిపల్లి లోని శ్రీ సీతారామ ఆంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. సద్గురు శ్రీ మాధవ నంద సరస్వతి స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు, 32 వ వార్డు కౌన్సిలర్ నాకోటి రామప్ప మల్లేశ్వరి దంపతుల ఆధ్వర్యంలో 108 కలశ జలములతో అభిషేకాలు జరిపి 1,900పాకలతో ఆంజనేయ స్వామి వారికి అర్చన చేయించారు. మాధవ నంద సరస్వతి స్వామి వారు మాట్లాడుతూ హనుమంతుడికి మనము ఎంత సేవ చేసినా తక్కువ కాదని ఆయన వ్యక్తం చేశారు.

# హనుమాన్ జయంతి వేడుకల్లో అన్నదాన కార్యక్రమం





శేరిలింగంపల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ :శేర్లింగంపల్లి చందానగర్ వేముకుంట శ్రీ వేణుగోపాల్ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకుని చందనగర్ డివి/జన్ పరిధిలోని వేముకుంటా శ్రీ వేణుగోపాల్ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం డివిజన్ యువనాయకులు దొంతి కార్తిక్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని ఎంబీసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్.జేరిపేటి జైపాల్ తో కలిసి ప్రారంభించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు దొంతి సత్యనారాయణ గౌడ్ హెూప్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కొండ విజయ్ పుట్ట వినయ్ కుమార్ గౌడ్ స్థానిక నాయకులు సునీత ప్రభాకర్ రెడ్డి,అలీ,హరి రాజన్ చందానగర్ డివిజన్ మాజీ యువజన అధ్యక్షుడు శ్రీనివాస్ చారి నరేందర్ దీపక్ వెంకటేష్ ఉపేందర్ విగ్నేష్ యోజన నాయకులు స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు



# బిజెపిని ఓడించడమే సామాజిక శక్తుల కర్తవ్యం



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :బడుగు బలహీన వర్గాల బద్ధ శత్రువుగా నిలిచిన బిజెపిని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించడమే సామాజిక శక్తుల కర్తవ్యం అని హైకోర్టు మాజీ న్యాయమూర్తి చంద్రకుమార్ కెవిపిఎస్ ఆధ్వర్యంలో సంగారెడ్డి లోని అంబేద్కర్ భవన్లో సదస్సు మంగళవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బీజేపీ పాలనలో దళితులపై దౌర్జన్యాలు పెరిగాయని తెలిపారు . అలాగే చూసినట్లయితే పాఠశాలల్లో విద్యార్థుల ఫీజులు పెంచి బిజెపి మోసం చేసిందన్నారు. మరియు కార్మికులు శ్రమజీవుల ఆశయాలను దెబ్బ కొట్టి మోడీ రాజ్యమేలుతున్నారని ఆయన కొనియాడారు వీళ్ళకొద్దీ ఫ్యాక్టరీలను మూతపడేసి కార్మికులను రోడ్డున వేశారని ఆయన ఆరోపించారు. ఇలాంటి సర్కార్ ఉంటే దేశాన్ని అమ్ముకుంటారని ఆయన కొనియాడారు. అందుకు బలహీనవర్గాల అందరూ బిజెపికి ఓటు వేయరాదని ఆయన తెలిపారు.

# ఎంపిగా నామినేషన్ వేసిన జర్నలిస్ట్ రమేష్.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి జిల్లా జయరాబాద్ నియోజకవర్గం కోయిరు మండలం దిగ్వల్ గ్రామ మాల సామాజిక వర్గానికి చెందిన జర్నలిస్ట్ రమేష్ జయరాబాద్ లోక సభ నియోజకవర్గం ఎంపీ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా మంగళవారం సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు అసెంబ్లీ సీటు గాని పార్లమెంట్ సీట్లు గాని బరిలో ఉండి గెలుచుకోవాలని సూచించారు

## రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ ఆధ్వర్యంలో

# కాంగ్రెస్ పార్టీ లో చేరిన మాజీ మేయర్ జాలి రాజమణి



రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా(సూర్య మొబైల్ రాజు)రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్, మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దిటి బాలరాజు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినమాజీ మేయర్ జాలి రాజమణి మరియు 40వ డివిజన్ కార్పొరేటర్ దుబాసి లలిత వారి తో పాటు 100 మంది మహిళా మహిళా నాయకురాలు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది,రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని మా పార్టీ అని ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారటీలలో 4 పథకాలు అమలయాని ఎలక్షన్ కోడ్ తర్వాత మరిన్ని బతకలతో పాటు అనేక సంక్షేమ పథకాల అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీ పాటు పడుతుందన్నారు, మే 13 తేదీన జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో వివేక్ వెంకటస్వామి తనయుడు గడ్డం వంశి కృష్ణ ని భారీ మెజార్టీతో ప్రతి కార్యకర్త, ప్రజలు గెలిపించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ తిప్పారపు శ్రీనివాస్ కార్పొరేటర్ ఫోర్ లీడర్ మహంకాళి స్వామి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దిటి బాలరాజు, మాజీ కార్పొరేటర్ రాజిరెడ్డి, బీసీ సెల్ కార్పొరేషన్ అధ్యక్షులు గట్ల రమేష్, డివిజన్ అధ్యక్షులు కల్వల రంజిత్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కులసాని శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ధనుంజయ, యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ శివ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కళ్యాణ్ సింహాచలం, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు అల్లిశంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భక్తాంజనేయ స్వామి హనుమాన్ టెంపుల్ లో అన్నదాన కార్యక్రమం



రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా(సూర్య మొబైల్ రాజు)మంగళవారం రోజు స్థానిక 48వ డివిజన్ శ్రీ భక్తాంజనేయ స్వామి హనుమాన్ టెంపుల్ లో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది, హనుమాన్ జయంతి సందర్భంగా 1000 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది గౌరవ కార్పొరేటర్ పెళ్లిరోజు సందర్భంగా ఇట్టి కార్యక్రమం నిర్వహించడం జరిగినది, ఇట్టి కార్యక్రమంలో గౌరవ కార్పొరేటర్ ఆధ్వర్యంలో దాతల సహాయ సహకారాలతో నిర్వహించడం జరిగినది. ఇంటి కార్యక్రమంలో గౌరవ కార్పొరేటర్ పొన్నం విద్యా లక్ష్మణ్ గౌడ్ మరియు కో ఆప్షన్ నెంబర్ తానుపర్తి విజయలక్ష్మి గోపాలరావు ప్రకాష్ రఘుపతి రాజేందర్ శ్రీను నాని యాదగిరి దాస్ శివ కపిల్ రాకేష్ సంపత్ సతీష్ పొన్నాల శంకర్ బుక్క ప్రతాప్ అబ్బాస్ టెంపుల్ అయ్యమహేష్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# చంద్రశేఖర్ నగర్ అభయాంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలు



రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా(సూర్య మొబైల్ రాజు)మంగళవారం రోజు స్థానిక చంద్రశేఖర్ నగర్ లోని అభయాంజనేయ స్వామి దేవస్థానం లో అర్చకులు మెట్టుపల్లి ఆంజనేయులు ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి పురస్కరించుకొని దేవాలయంలో హనుమాన్ కు ప్రత్యేక పూజలు నిర్వహించి హనుమాన్ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగినది అలాగే సుదర్శన హెూమం దేవాలయంలో నిర్వహించారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఓటర్ ఐడి కార్డులు పంపిణీ పూర్తి చేయాలి

కలెక్టర్ హరి నారాయణన్.



నెల్లూరు (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ):ఓటర్ ఐడీ కార్డుల పంపిణీ త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఎం .హరి నారాయణన్ అధికారులకు సూచించారు. ఓటర్లు జాబితాలో పేరు ఉండి ఎన్నికల కమిషన్ సూచించిన గుర్తింపు కార్డులలలో ఏదో ఒక గుర్తింపు కార్డు ఉంటే ఓటు వేయవచ్చని అన్నారు. మంగళవారం ఎన్నికల కంట్రోల్ రూమ్ లో నోడల్ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏర్పాటు చేసిన 18 చెక్ పోస్టులతో పాటు నెల్లూరు నగరంలోని ముఖ్య ప్రాంతాలలో తనిఖీలు చేపట్టాలని సూచించారు. ఎఫ్ ఎస్ టి ,ఎస్ ఎస్ టి టీములు క్షేత్రస్థాయిలో పర్యటించి అక్రమంగా తరలిస్తున్న వాటిని సీజ్ చేయాలన్నారు.కంటైనర్లు, గూడ్స్ వాహనాలు,లారీలు , బస్ లు,ఆటోలు ద్వి చక్ర వాహనాలు,ప్రతి వాహనాన్ని క్షున్నంగా తనిఖీ చేయాలన్నారు.మద్యం ,నగదు అక్రమంగా రవాణా జరగ కుండా పటిష్టం గా తనిఖీలు చెపట్టా లన్నారు. %వఇజూవఅఎ్‌బతీవ% అధికారులు, రిటర్నింగ్ అధికారులు సీజర్లపై దృష్టి పెట్టాలన్నారు.

# అంబేడ్కర్ పూలే సేవ సమితి ఖేఢ్ డివిజన్ అధ్యక్షుడిగా ఎస్ నర్సింలు



వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్:నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఖేడ్ పట్టణం పరిధిలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ రహీమ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై పండరి జిల్లా అధ్యక్షులు బైండ్ల క్రిష్ణ రాష్ట్ర అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో సంగారెడ్డి జిల్లా ఖేడ్ నియోజకవర్గంలో నాగల్గిద్ద మండలం ప్రాంతానికి చెందిన ఎస్ నర్సింలు గత రెండు సంవత్సరాలుగా అంబేద్కర్ పూలే సేవ సమితి లో పిల్లల హక్కుల పైన మానవ హక్కుల పరిరక్షణ ,అవినీతి నిర్మూలన,మహిళ హక్కుల పరిరక్షణ కోసం, ప్రజల సమస్యల పరిష్కారం కోసం పని చేసిన అనుభవ విధంగా అంబేద్కర్ పూలే సేవా సమితిలో పనిచేసిన అనుభవం ఉండటంతో ఖేఢ్ డివిజన్ అధ్యక్షుడిగా బైండ్ల క్రిష్ణ ను ఏకగ్రీవంగా నియమించడం జరిగింది. నియమిస్తూ ఈ రోజు పత్రిక ప్రకటనలు తెలిపిన ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ రహీమ్ మాట్లాడుతూ, విద్యా, వైద్య, ఆరోగ్య, న్యాయ, రెవెన్యూ, సమాచార హక్కు చట్టం, వినియోగదారులకు చట్టం, బాల బాలికల సంరక్షణ,మహిళ హక్కుల పరిరక్షణ,మానవ హక్కుల పరిరక్షణ చట్టాలు, విద్య హక్కు చట్టం, అంశాల పట్ల విద్యార్థులకు ప్రజలకు వారి హక్కుల పై అవగాహన కల్పించి వారి సమస్యలు పరిష్కారం చేయాలన్నారు అన్నారు.ఈ సందర్భంగా ఖేఢ్ డివిజన్ అధ్యక్షుడి గా నియమితులైన ఎస్ నర్సింలు మాట్లాడుతూ, నాకు అవకాశం ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ రహీమ్ కు రాష్ట్ర కమిటీ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలియజేయడం జరిగింది.

## నల్లాలకు పెట్టినమోటార్లు స్వాధీనము



సూర్యాపేట టౌన్,ఏప్రిల్ 23 (వాస్తవ తెలంగాణ న్యూస్) : సూర్యాపేట మున్సిపాల్టీ పరిధిలోని వివిధ వార్డ్ లలో ఇంటి నల్లా కనెక్షన్ లకు నేరుగా మోటార్లు పెట్టి నీటిని వాడుకుంటున్న గృహల ను ఈరోజు స్పెషల్ డ్రయివ్ చేసి నేరుగా పెట్టిన మోటర్లను మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్ ఆదేశంల మేరకు ఏ.ఈ వరుణ్ ,మున్సిపల్ నీటి సరఫరా ఎలక్ట్రికల్ సిబ్బందితో 16 మోటార్లను స్వాధీనము చేసుకోవడం జరిగింది.. పట్టణ గృహ యజమానులు తమ ఇండ్లలో నల్లా కనెక్షన్ కు మోటార్లు నేరుగా పెట్టవోద్దు అని పెట్టినచో ఇంటి నల్లా కనెక్షన్ కనెక్షన్ ను శాశ్వతంగా తొలిగించడం తో పాటు క్రిమినల్ కేసు నమోదు మరియు రూ 10000/– లు వేయడం జరుగున్నన్నారు.



## దేశిరెడ్డి వెంకటరమణారెడ్డి

(వాస్తవ తెలంగాణ ప్రతినిధి) సూళ్లూరుపేట డివిజన్ ఇంచార్జ్ : డిప్యూటేషన్ పై పనిచేయుచున్న స్కూల్ అసిస్టెంట్ సోషల్ పండిట్ కి తేదీ 23 ఏప్రిల్ 2024 నాడు జడ్పీహెచ్ఎస్ శ్రీ ధనమల్లి పాఠశాల నందు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. వారు 2023 అక్టోబర్ నందు ఈ పాఠశాలకు డిప్యూటేషన్ పై రావడం జరిగింది. తక్కువ కాలంలో విద్యార్థులతో మంచి సత్స సంబంధాలు కలిగి పాఠశాలలో విద్యార్థులకు చదువు తో పాటు ఆధ్యాత్మిక విషయాలు, చదువు పట్ల చైతన్యపరిచేటటువంటి విషయాలు ఎన్నో తెలియజేశారు.సారు జూన్ లో రిటైర్మెంట్ కాబోతున్నారు. వారి యొక్క రిటైర్మెంట్ జీవితం ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ పాఠశాల ప్రధానోపాధ్యాయుని ఆరూరు మంజుల మేడం పాఠశాల సిబ్బంది రమణారెడ్డి సార్ ని సన్మానించడం జరిగింది.



## నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సమర్పించిన కన్నంబాకం హరిబాబు

వాస్తవ తెలంగాణ ప్రతినిధి సూళ్లూరుపేట డివిజన్ ఇంచార్జ్ : తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గం ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కన్నంబాకం హరి కృష్ణ మంగళవారం నామినేషన్ పత్రాలు రిటర్నింగ్ అధికారి అందజేసారు.మంచి మనసున్న వ్యక్తి అందరికీ ఆప్తుడు ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేయడం చాలా సంతోషం తగిన విషయమని ఆయన సన్నిహితులు స్నేహితులు పేర్కొన్నారు.

# జగనన్న కోసం తడ మండలం సిద్ధం



సూళ్లూరుపేట డివిజన్ ప్రతినిధి: సూళ్లూరుపేట శాసనసభ్యులుకిలివేటి సంజీవయ్య ఆదేశాల మేరకు తడ మండలం సిద్ధం జగనన్న కోసం సంజీవయ్య గెలుపు కోసం 23 .4 .2024. దిన మంగళవారం ఉదయము ఎనిమిది గంటలకు. తడ మండలం భీములవారిపాలెం గ్రామపంచాయతీలో మూడవరోజు తడ మండలం కన్వీనర్ తడ సర్పంచ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మూడవసారి. ఎమ్మెల్యేగా సంజీవయ్యను తిరుపతి పార్లమెంట్ అభ్యర్థిగా మద్దెల గురుమూర్తిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమానికి తడ మండలం జడ్పిటిసిఇందుమతి కార్తీక్ స్థానిక సర్పంచి కోడి . ప్రకాష్. తడ మండలం ఎంపీటీసీలు వైస్ ఎంపీపీ రమేష్. తడ మండలం యూత్ ప్రెసిడెంట్ తిరుమల్ రెడ్డి. వైఎస్ఆర్సిపి నాయకులు. వేనాడు వాసు మొదలియార్. పూడి ఎక్స్ సర్పంచ్ మురుగన్ వైఎస్ఆర్సిపి నాయకులు. కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## నామినేషన్ దాఖలు చేస్తున్న ఇండిపెండెంట్ అభ్యర్థిని బిజ్జం కృష్ణప్రియ నామినేషన్ దాఖలు చేసిన 6 మంది అభ్యర్థులు



ఉదయగిరి ఏప్రిల్ వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి నియోజకవర్గ పరిధిలో మంగళవారం 6 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారి ప్రేమ్ కుమార్ కు అందజేశారు. మంగళవారం ఈరకంగా నామినేషన్ రావడం వింతగా మారింది. 1. పైడి. మనోహర్( రాడికల్ పార్టీ ఆఫ్ ఇండియా)2. కుంకు. బాలాజీ( యువ తులసి పార్టీ )3. డాక్టర్ మూలా. వెంకటరమణారెడ్డి ( ఇండిపెండెంట్ అభ్యర్థి)4. శ్రీమతి బిజ్జం. కృష్ణప్రియ ( ఇండిపెండెంట్ అభ్యర్థి)5. కేతిరెడ్డి.కృష్ణ కుమార్ రెడ్డి ( ఇండిపెండెంట్ అభ్యర్థి)6. డాక్టర్. అనిల్ కుమార్ రెడ్డి( కాంగ్రెస్ పార్టీ)అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు.

## వేసవి సెలవులు దృష్ట్యా మండల విద్యాశాఖ అధికారి సూచనలు



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :మండల కేంద్రమైన ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారి 1 షేక్ మస్తాన్ వలి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏప్రిల్ 24 నుండి జూన్ 11 వరకు అన్ని యాజమాన్యాల లోని పాఠశాలలకు వేసవి సెలవులు ఇవ్వడం జరిగినదని ఈ వేసవి సెలవుల్లో విద్యార్థులు ఉపాధ్యాయులు ఎండల బారిన పడకుండా వీలైనంతవరకు ఇంట్లోనే ఉంటూ ఆరోగ్యంగా ఆనందదాయకంగా ఉండాలని తెలియజేశారు. అన్ని పాఠశాలలోని ఉపాధ్యాయులు ఈరోజు విద్యార్థులకు లైబ్రరీ బుక్స్ అందజేసి వేసవి సెలవుల్లో వారి అభ్యసన పఠన సామర్థ్యాలు మెరుగుపడే విధంగా తగు సూచనలు సలహాలు ఇవ్వాలని చెప్పారు. వేసవి సెలవుల దృష్ట్యా అన్ని యాజమాన్యాల లోని పాఠశాలలో ఎటువంటి తరగతులు నిర్వహించిన ప్రభుత్వ నిబంధన మేరకు శాఖపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ముఖ్యంగా వేసవి సెలవుల్లో విద్యార్థులు బయట తిరగకుండా, ఈతకు నీటి గుంటలు మరియు బావులు దగ్గరకి వెళ్లకుండా ఉండేటట్లు తగు సూచనలు ఇచ్చి విద్యార్థుల తల్లిదండ్రులకు చరవాణి ద్వారా తెలియజేయాలని చెప్పారు.

# మాసాయిపేటలో వైసిపి ఇంటింటి ప్రచారం



వైసీపీ మండల కన్వీనర్ గానుగపెంట ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి మండల పరిధిలోని కొండాయపాలెం పంచాయతీ మాసాయిపేట గ్రామంలో ఉదయగిరి మండల వైస్సార్సీపీ కన్వీనర్ సీఎం ఓబుల్రెడ్డి గారి అద్వర్యం లో యువనాయకులతో జోరు అందుకున్న గడప గడప ప్రచారం. ఇందులో మాజీ జడ్పీటీసీ శ్రీనివాసులు రెడ్డి మరియు యువనాయకులు గానుగపెంట నరేంద్రనాథ్ రెడ్డి , మన్నెం హరి, మన్నెం జయకృష్ణ, చిన్న బాల, పొంగూరు మురళి వైఎస్ఆర్సీపీ నాయకులు కార్య కర్తలు అభిమానులు పాల్గొన్నారు..

# విజయసాయిరెడ్డి, ఖలీల్ లకు డిపాజిట్లు కూడా రావు.



**ఇంటింటి ప్రచారంలో టీడీపీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి.**

నెల్లూరు (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ):నెల్లూరు సిటీ నియోజకవర్గం 51వ డివిజన్ లోని పలు ప్రాంతాల్లో నేడు టీడీపీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి టీడీపీ జనసేన బీజేపీ కూటమి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు, పొంగూరు నారాయణ గార్లకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలోనే ఎవరేంటో ఏమిటనేది బహిర్గతం అయిందని, ఎన్నో కేసుల ఛార్జ్ షీట్ తో ఓ ప్రక్క విజయసాయిరెడ్డి గారు ఉంటే, క్లీన్ చిట్ తో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు నిలిచారని అన్నారు. నెల్లూరు పార్లమెంట్ పరిధిలో ఏ ఒక్కరిని అడిగినా వీపీఆర్ గారిపై ప్రేమాభిమానాలు వెల్లువెత్తుతున్నాయని, అదే తరహాలో నెల్లూరు సిటీ నియోజకవర్గం నారాయణ గారికి అడ్డాగా మారిపోయిందని అన్నారు. ఇక్కడ గత ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ చేసిన ఘోర తప్పిదాలు, వైసీపీలో వర్గ విభేధాలు, మస్లిం మైనారిటీలకు గత ఐదేళ్ళుగా అన్యాయాలు చేసి ఇప్పుడు ఓటు బ్యాంకు రాజకీయాల కోసం వారిని వాడుకోవడం అందరూ గుర్తించారని అన్నారు. అందుకే ఈ ఎన్నికల్లో వైసీపీ ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డికి, ఎమ్మెల్యే అభ్యర్థి ఖలీల్ కు డిపాజిట్లు కూడా రావని, వారు చిత్తుచిత్తుగా ఓడిపోవడం ఖాయమని అన్నారు. ప్రజలందరి ఆశీస్సులతో వీపీఆర్ గారు, నారాయణ గారు అఖండ మెజారిటీతో గెలవనున్నారని, వారి గెలుపు నెల్లూరు చరిత్ర పుటల్లో ఓ మైలురాయిగా మారబోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉదయగిరి శాసనసభ అభ్యర్థి గా మనోహర్ నామినేషన్



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి రాడికల్ పార్టీ తరపున ఎంఎల్ ఏ అభ్యర్థి గా పైడి.మనోహర్ తమ నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజా రమేష్ ప్రేమ్ కుమార్ కు అందజేశారు ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ప్రజలోకి తీసుకువెళ్లి మరింత చైతన్యం తీసుకురావాలనే ఉద్దేశంతో తాను రాడికల్ పార్టీ నుంచి నామినేషన్ దాఖలు చేశాను అన్నారు ఉదయగిరి ప్రాంత ప్రజలు అంబేద్కర్ ఆశయాలకు మద్దతుగా ఓటు వేయాలను కోరారు

# ఉదయగిరి నియోజకవర్గంలో వైసీపీకి బిగ్ షాక్.





**మెట్టుకూరు చిరంజీవి రెడ్డి వైసిపి పార్టీ సభ్యత్వానికి రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ పదవికి రాజీనామా.**

**రాజన్నదళం అధినేత మెట్టుకూరు చిరంజీవి రెడ్డి నారా లోకేష్ సమక్షంలో టిడిపి తీర్థం.**

**ప్రజా నేతగా, ప్రజా సేవకుల వెంట నడవాలని , అభివృద్ధి ప్రదాతను ముఖ్యమంత్రి చేయాలన్నదే నా లక్ష్యం.**

**మెట్టుకూరు చిరంజీవి రెడ్డి.**

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి నియోజకవర్గంలో వైసీపీకి బిగ్ షాక్ తగిలింది. ప్రజానేత రాజన్న దళం అధినేత నియోజకవర్గ ప్రజల కు సుపరస్థితులు, ప్రజల పక్షపాతి మెట్టుకూరు చిరంజీవి రెడ్డి వైసిపి పార్టీ సభ్యత్వానికి, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ పదవికి మంగళవారం రాజీనామా చేశారు. రాజీనామా లేఖను రాష్ట్ర పార్టీ కార్యాలయానికి పంపించారు. అనంతరం ఉదయగిరి నియోజకవర్గం ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ సూచనల మేరకు ఆయన తమ్ముడు కాకర్ల సునీల్ ఆధ్వర్యంలో మంగళగిరిలోని యువ నేత నారా లోకేష్ బాబు క్యాంపు కార్యాలయం నందు లోకేష్ బాబు సమక్షంలో మెట్టుకూరు చిరంజీవి రెడ్డి ఆయన అనుచరుడు మాలేపాటి వెంకట్ తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి సాధారంగా లోకేష్ బాబు పార్టీలోనికి ఆహ్వానించారు. పార్టీ విజయానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని నీ రాజకీయ భవిష్యత్తు మేము చూసుకుంటామని లోకేష్ బాబు అభయమిచ్చారు. ఉదయగిరి నియోజకవర్గంలోని ఎనిమిది మండలాలలో చిరంజీవి రెడ్డి అనుచర వర్గం ఉంది. కలిగిరి మండలంలో అత్యధిక మెజార్టీ సాధిస్తారు. మెట్టుకూరు టిడిపిలో చేరడంతో తెలుగుదేశం విజయం ఖాయమైంది. ఈ విజయాన్ని ఆపే శక్తి ఎవరికి లేదని తేలిపోయింది. ఈ సందర్భంగా కాకర్ల సురేష్ చిరంజీవి రెడ్డికి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.ఈ సందర్భంగా రాజన్న దళం అధినేత మెట్టుకూరు చిరంజీవి రెడ్డి మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణానంతరం ఆయనపై అభిమానంతో రాజన్న దళం పార్టీని స్థాపించి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలను చైతన్య పరిచాను అని, ఆయన తనయుడు కు అండగా ఉండాలని రాజన్న దళం పార్టీని వైసీపీలో విలీనం చేశానన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి , వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవను గుర్తించి నాకు సముచితక స్థానం కల్పించి సహాయం చేశారు. కానీ మొదలే వెనుకబడిన, మెట్ట ప్రాంతమైన మా ఉదయగిరి నియోజకవర్గం గడచిన ఐదేళ్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోక ఇంకా వెనుకబడిపోయింది. దీనికి కారణం ప్రభుత్వంతోపాటు ఉదయగిరి నియోజకవర్గం సుదీర్ఘకాలం ఒకే కుటుంబం కు చెందిన వారు పరిపాలనలో ఉండటం మరీ ఈ ఐదేళ్ల కాలంలో మరింత దయనీయ స్థితికి చేరింది. ప్రభుత్వములో ఉండి కూడా ప్రజలకు ఎలాంటి సహాయ సహకారం అందించలేక ఈ 5 సంవత్సరాలు మనోవ్యధకు గురికావడం జరిగింది. దేవుడిదయవల్ల నాకు ఒక్క అవకాశం వస్తే మెట్టప్రాంత ప్రజల దశాబ్దాల కలలను సాకారం చేసుకునేలా సేవ చేయగలనని నమ్మి ఆదిశగా ప్రయత్నించాను. అయినా తిరిగి అదే కుటుంబమునకు చెందిన వారికి వైయస్ఆర్ టికెట్టు ప్రకటించడం గడిచిన 8 నెలలు యథావిధిగా వారి అహంకార పూరిత వైఖరి మా ఉదయగిరి నియోజకవర్గ ప్రాంత అభివృద్ధిని, పేదప్రజల క్షేమాన్నీ కాంక్షించే నాకు మనోవేదన కలిగిస్తూ వచ్చినది.ఉదయగిరి నియోజకవర్గం అభివృద్దే ప్రాధాన్యతగా,మా నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలే శిరోదార్యంగా భావించి, జగన్మోహన్ రెడ్డి గారి కుటుంబం మీద నాకున్న అపార గౌరవాన్ని సైతం పక్కన పెట్టి బాధాతప్త హృదయంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి నేడు రాజీనామా చేయడం జరిగింది. చాలా రోజులుగా నాకు జరుగుతున్న అవమానకరమైన రాజకీయ సమీకరణాలను చూశాక రాజకీయాలకు దూరంగా ఉండాలని మొదట నిర్ణయించుకుని మౌనంగా ఉండిపోవడం జరిగింది. కానీ గత రెండు సంవత్సరములుగా మా ఉదయగిరి నియోజకవర్గం లో తన సొంత నిధులతో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజల హృదయాలలో సుస్థిర స్థానమును సంపాదించుకున్న శ్రీ కాకర్ల సురేష్ గారి సేవాబావాన్ని గుర్తించి , నా వల్ల కాకపోయినా కనీసం నా ప్రాంత ప్రజలకు మంచి జరగాలంటే ఇలాంటి సేవాభావం కలిగిన వ్యక్తులు రాజకీయాలకు అవసరం అని బావించి తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల ఉమ్మడి ఎన్డీఏ అభ్యర్థిగా వస్తున్న సురేష్ గారికి మరియు అదేవిధంగా మన ప్రాంతంలో గడచిన కొన్ని సంవత్సరములుగా వాటర్ ప్లాంట్లు ఏర్పాట్లు లాంటి మరెన్నో సేవా కార్యక్రమాలు చేపడుతూ నియోజకవర్గ ప్రజలకు అండగా నిలబడిన శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారిని ఎన్డీఏ ఎంపీ అభ్యర్థిగా వారిని గెలిపించుకునేలా నా మద్దతు ప్రకటించాలని నిర్ణయించుకున్నాను. ప్రజాసేవలో ఒకే బావ సారూప్యత కలిగిన వీరిద్దరి నాయకత్వంలో మా ఉదయగిరి నియోజకవర్గం అభివృద్ధి జరిగి తీరుతుందని నాకు సంపూర్ణ విశ్వాసం కలగడంతో, ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి ప్రదాత మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు, వారి కుమారుడు శ్రీ నారా లోకేష్ గారి సమక్షంలో నేడు తెలుగుదేశం పార్టీ నందు చేరడం జరిగిందని తెలిపారు.



# వైసిపి ప్రచారం లో మేకపాటి కోడళ్ళు


ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి పట్టణం లోని పలు ప్రాంతాలలో వైసిపి ప్రచారం కొనసాగింది శాసనసభ్యులు అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఇద్దరి కోడళ్ళు నిహారిక రెడ్డి శ్రేయ రెడ్డి పాల్గొన్నారు గడపగడపకు తిరిగి ఈ ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలు అందజేశారు ఎన్నికల్లో వైసీపీకి ఓటు వేయాలని అభ్యర్ధించారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## టెన్త్ లో కెజిబివి సత్ఫలితాలు పేద తల్లిదండ్రుల కళ్లలో సంతోషాన్ని నింపిన కేజీబివి విద్యార్థినిలు.



మర్రిపాడు (ప్రభాకర్ మేకల //వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ): ఆర్థికంగా వెనుకబడిన నేపథ్యాల నుండి వచ్చిన పేద పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడంపై దృష్టి సారించిన కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం నేడు మర్రిపాడు మండల కేంద్రంలో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అత్యుత్తమ ఫలితాలు సాధించి పేద తల్లిదండ్రుల కళ్లలో సంతోషాన్ని నింపుతుంది.భారతదేశంలో ప్రాథమిక విద్యను సార్వత్రికీకరించడానికి జాతీయ ప్రధాన కార్యక్రమం అయిన సర్వశిక్షా అభియాన్ లో భాగంగా పేద బాలికల కొరకు ప్రారంభించబడిన కేజీబివి ఉత్తమ విద్యానైపుణ్యం తో ప్రిన్సిపాల్ లక్ష్మీదేవి సారథ్యంలో టీచర్లు కళ్యాణి (బయాలజీ)భాగ్యలక్ష్మి (తెలుగు),జరిన్ తాజ్ బేగం( హిందీ) మోమిన్ (ఇంగ్లీష్ ),రమాదేవి ( మ్యాథ్స్ ),కృష్ణవేణి (ఫిజిక్స్ ), మస్తాన్ బీ( సోషల్) క్రమశిక్షణ చర్యలతో ప్రత్యేక తరగతులు, ప్రత్యేక ప్రణాళికలు. పాఠశాలలో మెరుగైన వసతులు కల్పించడంతో పాటు విద్యార్థునిలకు ఇంగ్లీష్ మీడియంలో నాణ్యమైన విద్యాబోధన అందేలా చర్యలు తీసుకున్నారు. ప్రత్యేక తరగతులు, పకడ్బందీ ప్రణాళికలతో విద్యను బోధించి ప్రతి రోజూ సాయంత్రం స్టడీ అవర్స్. వారాంతంలో ఆవారంలో పూర్తయిన సిలబస్ పై పరీక్షలు. ఏ సబ్జెక్టులో విద్యార్థులు వెనుకబడ్డారో గుర్తించి దానిపై ప్రత్యేక దృష్టిసారించారు. అలాగే సకాలంలో సిలబస్ ను పూర్తిచేశారు. పలు మార్లు రివిజన్ చేశారు. టీచర్లు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ విద్యార్థునిలకు వచ్చిన అనుమానాలను నివృత్తి చేశారు. దీంతో సోమవారం విడుదలైన పదో తరగతి ఫలితాల్లో మండల కేంద్రం మర్రిపాడు లోని కేజీబివిలో పదో తరగతి పరీక్షకు 39 మంది విద్యార్థినిలు హాజరు కాగా అందులో 36 మంది ఉత్తీర్ణ త సాధించారు 92.30% ఉత్తీర్ణత శాతం తో సత్ఫలితాలు నమోదు చేసారు.జి. సిరి 528/600, మొదటి స్థానంలో నిలవగా మిగిలిన నాలుగు స్థానాల్లో జి. సిరి 528/600, ఎం. వి. వినీత 525/600, పి. భవాని 510/600, జి. శ్రావణి 509/600.సత్తా చాటారు.ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినిలను ప్రిన్సిపాల్ లక్ష్మి దేవి టీచర్లు అభినందిస్తున్నారు. తమ పిల్లలు మంచి మార్కులు పొందడానికి ఉత్తమ విద్యా బోధన అందించిన కళాశాల టీచర్లు కళ్యాణి (బయాలజీ)భాగ్యలక్ష్మి (తెలుగు),జరిన్ తాజ్ బేగం( హిందీ) మోమిన్ (ఇంగ్లీష్ ),రమాదేవి ( మ్యాథ్స్ ),కృష్ణవేణి (ఫిజిక్స్ ), మస్తాన్ బీ( సోషల్)పట్ల విద్యార్థినిల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అభినవ్ ఆద్వర్యం లో వై సీ పి తీర్ధం పుచ్చుకున్న ఉదయగిరి దేశం నేతలు



**ఉదయగిరిలో 30 ఎస్సీ కుటుంబాలు వైసీపీలో చేరిక**

ఉదయగిరి ఇది. నిజం ప్రతినిధి :నేడు మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లి లోని మేకపాటి నివాసం లో స్థానిక నాయకులు అరవ పెంచలయ్య, ఆల్లగడ్డ తిరుపతయ్య, ఆరోను సమక్షంలో ఉదయగిరి ఎస్సి కాలనీ కి చెందిన 30 కుటుంబాలు స్థానిక వై సీ పి లో చేరిక ఎస్సి లలో ఎవరైనా పుట్టాలని అని బలహీన వర్గాల ను ఎగతాళి చేసిన చంద్రబాబు దళిత ద్రోహి... బీద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి సిఎం జగనన్న తోనె సాధ్యం. ఉదయగిరి పట్టణం ఎస్సి కాలనీ వాసులు అన్నారు పార్టీ లొ చేరిన వారికి కండువాలు కప్పి సాదరంగా అహ్వానించిన ప్రియతమ ఉదయగిరి నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేకపాటి రాజ గోపాల్ రెడ్డి తనయుడు మేకపాటి అభినవ్ రెడ్డి నేనున్నాను మీకు అండగా అంటూ వాళ్లకు ధైర్యము నింపారు

## స్థల ఏర్పాట్లను పరిశీలిస్తున్న మేకపాటి

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : ఉదయగిరి నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేకపాటి రాజ గోపాల్ రెడ్డి నామినేషన్ అపూర్వ ఘట్టానికి వేలాదిగా నాయకులు పార్టీ శ్రేణులు అభిమానులు పాల్గొననున్న శుభ సందర్భంగా నేడు నియోజకవర్గం కేంద్రమైన ఉదయగిరి లోని ఎ బీ ఎం ఆవరణ లో ఎవ్వరికీ ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకుగాను ఏర్పాట్లను పరిశీలిస్తున్న ప్రియతమ ఉదయగిరి నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి తనయుడు మేకపాటి అభినవ్ రెడ్డి స్థల పరిశీలన చేశారు

# జగనన్న గెలుపు మురళి అన్న గెలుపు కోసం

## మోకాళ్లపై నూట యాభై మెట్లు ఎక్కిన స్వరూప్



వాస్తవ తెలంగాణ న్యూస్ కోట :తిరుపతి జిల్లా కోట మండలం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా ప్రియతమ నాయకులు జగన్మోహన్ రెడ్డి మరియుగూడూరు నియోజకవర్గం ఎమ్మెల్యే గా మేరిగ మురళీ అన్న తిరుపతి ఎంపీ గా మద్దెల గురుమూర్తి అన్న భారీ మెజారిటీతో గెలవాలని చెన్నై పట్టణం లోని సేంట్ థామస్ మౌంట్ పుణ్యక్షేత్రం లో నూట యాభై మెట్లు మోకాళ్లపై ఎక్కిన తిరుపతి జిల్లా క్రిస్టియన్ సెల్ కార్యదర్శి మద్దూరు స్వరూప్ మాట్లాడుతూ మే నెలలో జరిగే ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి గా జగనన్న భరిమెజారిటీ తో గెలవాలని మరియు తిరుపతి ఎంపీ గురుమూర్తి గూడూరు ఎమ్మెల్యే గా మేరిగ మురళీ అన్న భారీ మెజారిటీ తో గెలవాలని సేంట్ తమోస్ మౌంట్ ను నూట యాభై మెట్లను మోకాళ్ళ పై మండుటెండలో నడిచి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మద్దూరు చిరంజీవి, స్వరాజ్, క్రిస్టియన్ సోదరులు పాల్గొన్నారు

# కూటమి అభ్యర్థులను గెలిపించాలి



**-కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే గూడూరు ను నెల్లూరులో కలుపుతాం**

**ప్రచారంలో బిజెపి నాయుకులు**

గూడూరు, వాస్తవ తెలంగాణ :ఎన్డీయే కూటమి అభ్యర్థులుగా తిరుపతి ఎంపిగా పోటీ చేస్తున్న డాక్టర్ వరప్రసాద్ రావు,ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న పాశం సునీల్ కుమార్ లకు ఓటు వేసి గెలిపించాలని బిజెపి నాయకులు ఓటర్లను కోరారు.మంగళవారం గూడూరు పట్టణం తూర్పు వీది, అరుకాళ్ల మండపం, పూలతోట ప్రాంతాల్లో బీజేపీ అర్బన్ మండల పార్టీ అధ్యక్షులు బాలకృష్ణ నాయుడు,బిజెపి నాయుకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించి ప్రధాని నరేంద్ర మోడీ చేపట్టిన సంక్షేమ పథకాల కరపత్రాలను ఇంటింటికీ పంచుతూ ప్రచారం చేపట్టారు. ఈ ప్రచారంలో భాగంగా ఆధ్యాత్మిక గురువు సునీల్ కుమార్ నిర్వహిస్తున్న హనుమ జయంతి పూజాకార్యక్రమాల్లో పాల్గొని కూటమి అభ్యర్థులు గెలుపు కోసం పూజలు చేయించి సునీల్ కుమార్ స్వామి నుండి ఆశీర్వాదం తీసుకొన్నారు.అనంతరం మే నెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో పార్లమెంటు భారతీయ జనతా పార్టీ బలపరిచిన,ఎన్డీఏ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వెలగపల్లి వరప్రసాద్ రావు గుర్తు కమలం మీద, గూడూరు అసెంబ్లీ తెలుగుదేశం బలపరిచిన ఎన్డీఏ అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్ గుర్తు సైకిల్ మీద, మీ పవిత్రమైన ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా అర్బన్ మండల పార్టీ అధ్యక్షుడు మాట్లాడుతూ రాష్ట్రంలో,దేశంలో ఎన్డీఏ బలపరిచిన తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీ ప్రభుత్వాలు అధికారంలోకి వస్తే, రైతులకు, యువతకు, మహిళలకు అనేక పథకాలను ప్రవేశపెట్టి దేశాన్ని అభివృద్ధి చెందే బాటలో ఏర్పరుస్తారన్నారు. ఎన్డీఏ కూటమి టిడిపి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారం చేపట్టిన వెంటనే నెల్లూరు జిల్లాలో కలుపుతారని హామీ ఇచ్చారు. ఈ ప్రచారకార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి.. గుంజి శ్రీనివాసరావు, పట్టణ యువ నాయకులు కే దయాకర్, పట్టణ ఓపీసీ అధ్యక్షులు.. కటికాల సురేష్ పాల్గొన్నారు.

# జన సునామీతో బయలుదేరి ఆలూరులో నామినేషన్ దాఖలు చేసిన వైసీపీ అభ్యర్థి విరుపాక్షి.




ఆలూరు ఏప్రిల్ 23 వాస్తవ తెలంగాణ న్యూస్: ఆలూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బి. విరుపాక్షి మంగళవారం అంగరంగ వైభవంగా జన సునామీ తరలిరాగా తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి రాము నాయక్ కు అంద చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలూరు చరిత్రలోనే నామినేషన్ వేయుటకు ఎంతమంది జగనన్న అభిమానులు రావడం ఒక చరిత్ర అని అన్నారు. ఈ జన సునామీ దెబ్బకు తెలుగుదేశం మరియు ఇతర ప్రతిపక్షాలు కొట్టుకుపోతాయన్నారు. నాకైతే ఈ నియోజకవర్గ వైసీపీ అభిమానులు నాయకులు కార్యకర్తలు చూసి నేను విజయం సాధించినంత సంతోషంగా ఉంది, అదేవిధంగా ఎంపీ అభ్యర్థి బివై రామయ్య కూడా పార్లమెంటుకు పోవడానికి దారి సుగమయిందని ఆయన అన్నారు. నామినేషన్ పోయేటకు వెళుతుండగా ఆయన వెంట ఆలూరు జడ్పిటిసి ఏరూరు శేఖర్, వైకుంఠ మల్లికార్జున చౌదరి, బి వై రామయ్య, సురేందర్ రెడ్డి తదితరులు విరుపాక్షి వెంట వెళ్లి నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. అనంతరం విరుపాక్షి ఆయన సతీమణి చేత మరొక నామినేషన్ సెట్టు దాఖలు చేసినట్లు తెలియజేశారు. మరి ముఖ్యంగా ఆయన మాట్లాడుతూ ఈ సార్వత్రిక ఎన్నికలలో వైసీపీ ఎమ్మెల్యేలు సునామి సృష్టించి మరొకసారి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయుటకు తహతహలాడుతున్నారన్నారు మే 13 వ తారీకు ఫ్యాన్ గుర్తు పోయి నియోజకవర్గ ప్రజలు సునామీ సృష్టించి మొట్టమొదటి కానుకగా జగన్మోహన్ రెడ్డికి ఆలూరు నియోజకవర్గం నుండి వైసీపీ అభ్యర్థిని అఖండ మెజార్టీతో గెలిపించి కానుకగా ఇవ్వనున్నారని ఆయన అన్నారు. కావున ప్రజలు నాపై చూపిన అభిమానాలకు ప్రతి ఒక్క కార్యకర్తకు నాయకుడికి అభిమానికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఆయన అన్నారు. రాబోవు దినాలలో వైసీపీ ప్రభుత్వం ఏర్పడితే ఆలూరు నియోజకవర్గం ఏ రకంగా అభివృద్ధి చెందుతుందో చేసి చూపిస్తానన్నారు. రైతులకు సాగునీరు ప్రజలకు తాగునీరు అందిస్తూ ఆస్పరి సమీపంలో టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ నిర్మించుటకు పై అధికారులతో మాట్లాడి సమ్మహాలు చేస్తానని ఆయన అన్నారు. అదేవిధంగా జింకల పార్కును ఏర్పాటు చేయుటకు కూడా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తో మాట్లాడి రైతులకు పట్టలు జరగకుండా కాపాడే విధంగా కృషి చేస్తానని ఆయన అన్నారు. నన్ను నియోజకవర్గ ప్రజలు ఆదరిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి నేను ఆదరిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు హరిచక్రపాణి రెడ్డి, చిప్పగిరి ఎంపీపీ మారయ్య, శశికళ, సౌమ్య రెడ్డి, ఆస్పరి జడ్పిటిసి దొరబాబు, ఆలూరు సొసైటీ డైరెక్టర్ అరికెర వెంకటేశ్వర్లు, 6 మండలాలకన్వీనర్లు, కో కన్వీనర్లు, మాజీ సర్పంచులు మరకట్టు యల్లప్ప, మూ సానపల్లి సోమశేఖర్, మౌలా, మల్లయ్య, హనుమంతు, మాదన్న, జి రంగన్న, హరే రామ తిక్కన్న, మరియు ఆరు మండలాల వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# చీరాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం కొండయ్య నామినేషన్ కు ప్రజలు తరలిరండి.



బాపట్ల జిల్లా చీరాల వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :చీరాల టిడిపి కార్యాలయంలో యానాది సంఘాల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు తిరువీధుల శంకర్ ప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారంనాడు పత్రిక సమావేశంలో మాట్లాడుతూ మైదాన ప్రాంతంలో నివసించే గిరిజనులు పది లక్షల జనాభా కలిగిన యానాదులకు జగన్మోహన్ రెడ్డి మోసం చేయడం జరిగింది. ఆయన నిర్వహించిన పాదయాత్రలో యానాదులకు ఎమ్మెల్సీ, యానాది కార్పొరేషన్, సబ్సిడీ లోన్స్ ఇస్తామని చెప్పి, హామీలను నెరవేర్చకుండా లంబాడి, ఎరుకల కులాలకు చెందిన వారికి ట్రై కార్ చైర్మన్, ఎస్టీ కమిషన్ చైర్మన్, టిటిడి మెంబర్ లాంటి పదవులు మరియు ఎమ్మెల్సీ ఇచ్చియున్నారు. కానీ, యానాదులకు పదవులు గాని, యానాది నాయకులకు, ప్రజలకు అందుబాటులోకి వచ్చి వారి సాధక బాధలు వినక జగన్మోహన్ రెడ్డి వారిని ఇప్పుడు వరకు ఓటర్లుగానే గుర్తించారు. ఇకనైనా యానాదులు, యానాది నాయకులు, ఉద్యోగస్తులు, మేధావులు ఆలోచించుకొని, యానాది ప్రజలు, యానాది జాతి, ఉనికి, అభివృద్ధి కాపాడాలంటే మనం ఐక్యతగా నిలబడి తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి పార్టీకి మద్దతు తెలిపి, చీరాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ ఎం కొండయ్య కు, అదేవిధంగా బాపట్ల పార్లమెంట్ ఎంపి అభ్యర్థి తేన్నేటి వెంకట కృష్ణ ప్రసాద్ ఓటు వేసి మన యానాదుల అభివృద్ధి కొరకు నారా చంద్రబాబు సిఎంగా చేసుకుని, యానాది కార్పొరేషన్, ఎస్టీ కమిషన్ నెంబరు ఇతర నామినేటెడ్ పదవులను మరియు సబ్సిడీ లోన్స్, మూడు సెంట్ల స్థలంలో ఇళ్ళు నిర్మించి ఇస్తామని హామి ఇస్తామని హామీ ఇచ్చినారు. కాబట్టి యానాదుల మనుగడ కొరకు, అభివృద్ధి కొరకు మద్దతు తెలుపుతున్నామని యానాదుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు తిరువీధుల శంకర్ ప్రసాద్ తెలియపరుస్తూ, ఈ నెల 25 వ తేదిన ఎంఎం కొండయ్య ఎమ్మెల్యే అభ్యర్థి చీరాల పట్టణానికి ఎస్సీ, ఎస్టీ, బిసి మరియు మైనారిటీ వారందరూ నామినేషన్ దాఖలు చేసే సమయంలో పాల్గొని, విజయవంతం చేసి, ఎమ్మెల్యే, ఎం పి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యానాది నాయకులు యాకసిరి అంజిబాబు, మురళి, యాకసిరి జాలయ్య, మల్లవరపు కోటేశ్వరరావు, యాటగిరి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్ కు ఎంపికైన పతాని సురేందర్



ఆర్మూర్ ఏప్రిల్ 23 వాస్తవ తెలంగాణ న్యూస్ :ఆర్మూర్ మండలంలోని చేపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తున్న పతాని సురేందర్ ఎస్ సి ఈ ఆర్ టి ఆధ్వర్యంలో జరిగే సైన్స్ సెమినార్ కు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చేతనకుమారి తెలియ చేశారు. ఈనెల 26వ తేదీన ఎస్ సి ఈ ఆర్ టి ఆధ్వర్యంలో జరిగే సైన్స్ సెమినార్లో "సైన్స్ ఎడ్యుకేషన్ రైజింగ్ భారత్" అనే అంశంపై "పాఠశాల ఆవిష్కరణలకు కేంద్ర బిందువు" అనే ఉప అంశం కింద సెమినార్లో పేపర్ ప్రజెంటేషన్ లో పాల్గొంటారనితెలిపారు. మా పాఠశాల ఉపాధ్యాయుడు రాష్ట్రస్థాయి సెమినార్ కు ఎంపిక కావడం సంతోషకరమని, ఈ సందర్భంగా సురేందర్ ను పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు మాధవరెడ్డి,అనసూయదేవిగంగాధర్,రఘునాథ్,అశోక్, భాగ్యలక్ష్మి, జిల్లా సైన్స్ అధికారి గంగా కిషన్ తదితరులు అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

# నిన్నటి దాకా ఒక లెక్క, నేటి నుంచి నుండి ఒక లెక్క, నరేంద్ర వర్మ విజయం పక్కా



బాపట్ల జిల్లా,బాపట్ల వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :కనుల పండుగగా సాగిన వేగేశన నామినేషన్ పర్వం వేగేశన నరేంద్ర వర్మరాజు ప్రమాణ స్వీకారం విజయానికి సంకేతమలా వేలాదిగా తరలొచ్చిన జనం అడుగడుగునా గజమాలలే ఎక్కడ చూసినా ఆనంద హోరతులే ఎటు చూసినా జనప్రభంజనమే బాపట్ల నేల ప్రసవించిందా అన్న చందంగా కిక్కిరిసిన ఊరూ, వాడా మండే ఎండను సైతం లెక్క చేయక, గుండెల నిండా అభిమానంతో జనం.. జన సంద్రమైన బాపట్ల నలుదిక్కులూ హనుమాన్ జయంతి రోజున నరేంద్ర వర్మ రాజు నామినేషన్: వర్మ విజయం పక్కా అంటోన్న రాజకీయ విశ్లేషకులు చరిత్రను తిరగరాయబోతోన్న టీడీపీ మిత్రపక్షత్రయం ప్రజా మద్దతుతో భావపురి శిఖలో ఎగరనున్న పసుపుజెండా బాపట్ల నియోజకవర్గ టీడీపి,జనసేన, బీజేపీ కూటమి పార్టీల ఉమ్మడి అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ రాజు నామినేషన్ పర్వం కనులు పండుగగా సాగింది, ఇది నామినేషన్ మహోత్సవమా.. లేక బ్రహ్మోత్సవమా అన్న చందంగా సాగింది వేగేశన నామినేషన్ పర్వం, పిట్టలవానిపాలెం మండలం, అల్లూరు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో వేగేశన నరేంద్ర వర్మ రాజు టీడీపి,బీజేపి,జనసేన నాయకులు, అభిమానులు, కార్యకర్తలు వెంటనడువగా, కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు, శాస్త్రోక్తంగా ఆలయ పూజారులు పూజలు జరిపి నరేంద్ర వర్మ రాజుకి ఆశీర్వచనాలు అందించారు. అనంతరం అశేష జనవాహిని నడుమ ప్రచార రథంపై ప్రజలకు అభివాదం చేస్తూ ఖాజీపాలెం,పిట్టలవాని పాలెం,చందోలు, రెడ్డిపాలెం, బిడారు దిబ్బ, బుద్ధాం, కర్లపాలెం, నందిరాజుతోట, బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ, దరివాద కొత్తపాలెం,శ్రీనివాస్ సినిమాహాల్ గడియార స్థంబం, నుండి ఎమ్మార్వో ఆఫీస్ కు చేరుకుని ఎన్నికల అధికారికి నామినేషన్ దాఖలు చేశారు. ఈ క్రమంలో అల్లూరు మొదలు ప్రతి పల్లె కదిలొచ్చింది, అడుగడుగునా నీరాజనాలే, ఏ దిక్కు చూసినా జనమే, ఏ వైపు చూసినా జన ప్రభంజనమే, కను చూపుమేరలో జన సంద్రాన్ని పోలినట్లు జనం తండోప తండాలుగా తరలి వచ్చారు, ఇంత జనాన్ని బాపట్ల పట్టణం ఒక్కసారి కూడా చూసుండొకపోవచ్చేమో అన్న అనుమానం కలుగక మానదు, ఈ దృశ్యాన్ని చూసిన వారెవరికైనా బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ వద్ద నుండి బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్ , మాజీ టీడీపీ ఎమ్మెల్సీ, ప్రస్తుత బీజేపీ నాయకులు అన్నం సతీష్ ప్రభాకర్ నరేంద్ర వర్మ రాజుగారితో కలిసి తహశీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు, జనసేన బాపట్ల నియోజకవర్గ సమన్వయ కర్త నామన శివన్నారాయణ ప్రచార రథంపై నుండి జనసైనికులను ఉత్సాహ పరుస్తూ నరేంద్ర వర్మరాజు నామినేషన్ ప్రక్రియకు మరింత ఊపును తెచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపి,జనసేన, బీజేపీ పార్టీల నాయకులతో పాటు వేలాదిగా కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నామినేషన్ అనంతరం టీడీపి మాజీ ఎమ్మెల్సీ, ప్రస్తుత బీజేపీ నాయకులైన అన్నం సతీష్ ప్రభాకర్ మీడియాతో మాట్లాడుతూ పిట్టలవానిపాలెం మండలం అల్లూరు గ్రామం మొదలుకొని వయా ఖాజీపాలెం, పిట్టలవాని పాలెం, చందోలు, రెడ్డి పాలెం, బిడారు దిబ్బ,బుద్ధాం, కర్లపాలెం వయా బాపట్ల ఇంజనీరింగ్ కాలేజ్ మీదుగా బాపట్ల ఎమ్మార్వో కార్యాలయంలో ఎలెక్షన్ రిటర్నింగ్ అధికారికి నామినేషన్ దాఖలు చేసేవరకూ సుమారు 30కిలోమీటర్ల మేర దారి పొడుగునా వేలాది మంది ప్రజలు, అభిమానులు పొద్దున్న ఏడు గంటల నుండి మధ్యాహ్నం 02:30 వరకూ ఎండను సైతం లెక్క చెయ్యకుండా వచ్చారన్నారు. 2014, 2019లో వచ్చినంత జనాన్ని మళ్లీ ఇవాళ చూశానన్నారు, అప్పటి చేదు అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పని చెయ్యాలన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తల్లో గెలవాలనే కసి స్పష్టంగా కనబడుతోందన్నారు. ఇప్పటి నుండి ప్రత్యర్థి పార్టీలు ప్రలోభాలకు, అవసరమైతే ఇబ్బందులకు గురిచేస్తారని, దానికి తట్టుకుని నిలబడాలని కూటమి పార్టీల కార్యకర్తల్లో ధైర్యాన్ని నూరిపోశారు. పోలింగ్ రోజున ఆఖరి ఓటు పోల్ అయ్యే వరకూ ఇవాళ నామినేషన్ లో ఏదైతే ఉత్సాహాన్ని చూపించారో అదే ఉత్సాహాన్ని చివరి వరకూ కొనసాగించాలన్నారు. బాపట్ల నియోజకవర్గ టీడీపి, బీజేపీ, జనసేన, కూటమి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ ఇంతటి మండుటెండలో సైతం ఉదయం ఏడుగంటల నుండి మధ్యాహ్నం 02:30 గంటలకు నామినేషన్ ప్రక్రియ వరకూ తనకు వెన్నుదన్నుగా నిలిచిన ప్రతి ఒక్క అభిమానికి, కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు, ప్రజలకు మంచి చెయ్యాలని చూస్తే ప్రజల నుండి ఇంతటి ప్రోత్సాహంతో పాటు సహాయ సహకారాలు ఉంటాయా అని అనిపించిందన్నారు. నా దఫాలుగా బాపట్ల అసెంబ్లీ నియోజకవర్గ స్థానంలో ఓడిపోతున్నామని ఈసారి ఎలాగైనా గెలవాలన్న కసి ప్రజలు, అభిమానుల్లో బలంగా నాటుకుందన్నారు. అవినీతి నాయకుల్ని గౌరవంగా సాగనంపడమే అంతిమ లక్ష్యంగా టీడీపీ,జనసేన,బీజేపీ పార్టీలు పని చేస్తున్నాయని, పవన్ కళ్యాణ్ వారి త్యాగం, బీజేపీ,జనసేనలతో కలిసి టీడీపి రాష్ట్రాన్ని పునర్నిర్మించేందుకే మూడు పార్టీలు కూటమిగా ఏర్పడ్డాయన్నారు. భవిష్యత్తులో బాపట్ల నియోజకవర్గంలో వ్యాపారులైతే కావచ్చు, ప్రజలైతే కావచ్చు, రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా స్వతహాగా అధికారులతో పని చేయించుకోగలిగే స్వేచ్ఛా వాతావరణాన్ని కల్పించేలా పని చేస్తానన్నారు. తాను ప్రజా సేవకుడ్నని, ప్రజలు పని కల్పిస్తే చేయడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. రైతులకు, సాగునీరు ప్రజలకు తాగు నీరు, పంటకాలువల నిర్మాణం, మురికి కాలువల ప్రక్షాళన మొదలగు కనీస అవసరాలను తీర్చేదిశగా పనిచేస్తానని బాపట్ల ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా తెన్నేటి కృష్ణ ప్రసాద్ ని గెలిపించాల్సిందిగా ప్రజలను కోరారు.



## కరణం వెంకటేష్ బాబుకి 300 మంది మద్దతు తెలిపారు

బాపట్ల జిల్లా చీరాల వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : చీరాల మునిసిపాలిటీ ఒకటో వార్డు 300 కాలనీ వాస్తవ్యులు వంగర అమర లింగయ్య,కారంపూడి దుర్గాబాబు,రంగా శ్రీను,గుదంటి శ్యాంసుందర్,తిరువీధుల ప్రసాద్ చీరాల వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్ ని కలిసి వారి సంపూర్ణ మద్దతు తెలియజేశారు....



# నామినేషన్ల వెల్లువ.

**ఐదోరోజు అసెంబ్లీ నియోజకవర్గాలకు 36 మంది, పార్లమెంటుకు 5 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు.**

**నెల్లూరు పార్లమెంటు స్థానానికి విజయ సాయిరెడ్డి నామినేషన్ దాఖలు:**

**అధిక సంఖ్యలో నామినేషన్లు దాఖలు చేసిన ఇండిపెండెంట్లు**

నెల్లూరు, ఏప్రిల్ 23 :(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ): 2024 సార్వత్రిక ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో ఐదో రోజు మంగళవారం పలు రాజకీయ పార్టీల అభ్యర్థులు, ఇండిపెండెంట్ అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. జిల్లావ్యాప్తంగా అసెంబ్లీ నియోజకవర్గాలకు 36 మంది అభ్యర్థులు 44 సెట్లు, నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గానికి ఐదుగురు అభ్యర్థులు ఐదు సెట్ల నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారులకు అందజేశారు. నెల్లూరు పార్లమెంటు స్థానానికి వైయస్సార్సీపి అభ్యర్థిగా వేణుంబాక విజయసాయిరెడ్డి, ఇండిపెండెంట్ అభ్యర్థిగా వేణుంబాక సునంద రెడ్డి నామినేషన్ పత్రాలను నెల్లూరు పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి హరి నారాయణన్ కు అందజేశారు. కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గౌస్ మొహిద్దిన్, తెలుగుదేశం పార్టీ అభ్యర్థులుగా ఇంటూరి నాగేశ్వరరావు, ఇంటూరి



సౌజన్య నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి విద్యాధరికి అందజేశారు. ఆత్మకూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి సమాజ్ వాది పార్టీ అభ్యర్థిగా రామిశెట్టి వెంకటేశ్వర్లు, బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థిగా టి కృష్ణ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి మధులతకు అందజేశారు. నెల్లూరు రూరల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి తరపున మరో సెట్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి మలోలకు అందించారు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా షేక్ ఫయాజ్, బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థిగా శ్రీరాములు నామినేషన్ పత్రాలను అందజేశారు. నెల్లూరు సిటీ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి సిపిఐ (మార్క్సిస్ట్) మూలం రమేష్, ఇండిపెండెంట్ అభ్యర్థులుగా అవధానం సత్య సాయి, దాసరి గౌతమ్, వేలూరు రంగారావు నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి వికాస్ కు అందజేశారు. సర్వేపల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థులుగా ప్రసాద్, బిరదవోలు మస్తానయ్య నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి చిన్న ఓబులేసుకు అందజేశారు. ఉదయగిరి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సోము అనిల్ కుమార్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి ప్రేమ్ కుమార్ కు అందజేశారు. కోవూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థిగా కిడింపాటి అనిల్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి సేదు మాధవన్ కు అందించారు. ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు పలువురు ఇండిపెండెంట్ అభ్యర్థులు, ఇతర పార్టీల అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారులకు అందజేశారు.

# రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్ కు ఎంపికైన పతాని సురేందర్



ఆర్మూర్ ఏప్రిల్ 23 వాస్తవ తెలంగాణ న్యూస్ :ఆర్మూర్ మండలంలోని చేపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తున్న పతాని సురేందర్ ఎస్ సి ఈ ఆర్ టి ఆధ్వర్యంలో జరిగే సైన్స్ సెమినార్ కు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చేతనకుమారి తెలియ చేశారు. ఈనెల 26వ తేదీన ఎస్ సి ఈ ఆర్ టి ఆధ్వర్యంలో జరిగే సైన్స్ సెమినార్లో "సైన్స్ ఎడ్యుకేషన్ రైజింగ్ భారత్" అనే అంశంపై "పాఠశాల ఆవిష్కరణలకు కేంద్ర బిందువు" అనే ఉప అంశం కింద సెమినార్లో పేపర్ ప్రజెంటేషన్ లో పాల్గొంటారనితెలిపారు. మా పాఠశాల ఉపాధ్యాయుడు రాష్ట్రస్థాయి సెమినార్ కు ఎంపిక కావడం సంతోషకరమని, ఈ సందర్భంగా సురేందర్ ను పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు మాధవరెడ్డి,అనసూయదేవిగంగాధర్,రఘునాథ్,అశోక్, భాగ్యలక్ష్మి, జిల్లా సైన్స్ అధికారి గంగా కిషన్ తదితరులు అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

Publisher,Owner by:**CHINTHALA RAMAKRISHNA,H**.No.9-17/2A Mandal,: **GUMMADIDLA** Dist:SANGAREDDY,T.State 502313.
Editor:**CHINTHALA RAMAKRISHNA**,Printer :**MALLIKARJUNANAGAR**.D.No.465/1Mandal,:**GUMMADIDLA** Dist: SANGAREDDY, TS,.**RNI NO:TELTEL/2022/81794.**Phone :8499902850